బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

సారపాక, అక్టోబర్ 1: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రగతి పథంలో దూసుకుపోతున్నదని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆదివారం సారపాక, కోయగూడెం, తాళ్లగొమ్ముూరు పంచాయతీల్లో రూ.2.5కోట్ల సీడీఎఫ్ నిధులతో నిర్మించిన 46 సీసీ రోడ్లకు ఆదివారం ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం మౌలిక సదుపాయాల నిమిత్తం నిధులు మంజూరు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతో పాటు నిర్దేశించిన గడువులోపు పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధి బాట పట్టాయన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్న పనులు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. రాష్ట్రానికి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, సంక్షేమంలో నెంబర్‌వన్ స్థానానికి తెలంగాణ చేరుకుంటుందని రేగా స్పష్టం చేశారు. అనంతరం కోయగూడెం పంచాయతీలో ఐటీసీ బంగారు భవిష్యత్ వాష్ ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో రూ.16లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని రేగా ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఆయన పిల్లలతో కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, ఎంపీడీవో వివేక్‌రామ్, ఎంపీవో సునీల్ శర్మ, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, ఐటీసీ హెచ్ఆర్ మేనేజర్ శ్యామ్‌కిరణ్, అడ్మిన్ మేనేజర్ చెంగల్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీశ్, సర్పంచ్‌లు పోతునూరి సూరమ్మ, తుపాకుల రామలక్ష్మి, కొయ్యల పుల్లారావు, ఈవో కంది మహేశ్, కొనకంచి శ్రీను, తిరుపతి ఏసోబు, బాలి శ్రీహరి, సానికొమ్ము శంకర్‌రెడ్డి, బెజ్జంకి కనకాచారి, ఎల్లంకి లలిత, చుక్కపల్లి బాలాజీ, సాయిబాబా, రవి కుమార్, దాసు, బానోత్ శ్రీను, భూక్యా చిరంజీవి, ఆయా పంచాయతీల కార్యదర్శులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తున్న రేగా కాంతారావు

చెత్త రహిత సమాజం కోసం కృషిచేయాలి

చెత్త రహిత సమాజం కోసం కృషిచేయాలని రేగా కాంతారావు అన్నారు. సారపాకలోని ప్రధాన కూడలి వద్ద స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రోడ్లను ఊడ్చి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేందుకు పరిశుభ్రత పాటించాలన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఐటీసీ హెచ్ఆర్ హెడ్ శ్యామ్‌కిరణ్, అడ్మిన్ మేనేజర్ చెంగల్‌రావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వాష్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

తాగునీటి పైప్‌లైన్ పనుల ప్రారంభం

సారపాక, అక్టోబర్ 1: సారపాక గ్రామపంచాయతీలో తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు ఐటీసీ సహకారంతో సీఎస్ఆర్ నిధులు రూ.50లక్షలతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న తాగునీటి పైపులైను పనులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు, అధికారులు ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఐటీసీ హెచ్ఆర్ హెడ్ శ్యామ్‌కిరణ్, ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్‌రావు, జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, సానికొమ్ము శంకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, తిరుపతి ఏసోబు, గుల్‌మహ్మద్, సర్పంచ్‌లు కొయ్యల పుల్లారావు, తుపాకుల రామలక్ష్మి, సూరమ్మ, ఈవో కంది మహేశ్‌తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఉద్యోగుల సేవలు స్ఫూర్తిదాయకం

మణుగూరు టౌన్, అక్టోబర్ 1: సింగరేణి ఉద్యోగుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకమని సింగరేణి వైద్యుడు శేషగిరిరావు అన్నారు. ఆదివారం తోగ్గూడెం సమ్మక్క, సారలమ్మ గద్దెల సమీపంలోని శివం ఫంక్షన్ హాల్‌లో జరిగిన మణుగూరు పీకేఓసీ-2 సింగరేణి ఉద్యోగి అయితం రాజు లక్ష్మి దంపతుల ఉద్యోగ విరమణ సందర్భంగా కుటుంబ సభ్యులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంతోశ్‌నగర్ బాలవెలుగు పాఠశాల 60 మంది విద్యార్థులకు రెండు జతల చొప్పున ఏకరూప దుస్తులు అందజేశారు. అనంతరం రాజు, లక్ష్మి దంపతులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో యాదగిరి కుటుంబ సభ్యులు సాయిబాబు సతీశ్ చంద్ర, పావని, కొత్త గుండ్ల రాములు, రామకళ, సింగరేణి సేవా సమితి సభ్యులు నాసర్‌పాషా, మంగీలాల్, సహోద్యోగులు పీ నారాయణ, బాలవెలుగు పాఠశాల నిర్వాహకులు బీ జగన్‌మోహన్‌రెడ్డి, సుహాసిని, దేవిలలిత, రాధ, ఓసీ-2 అధికారులు పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫాం అందజేస్తున్న శేషగిరిరావు

నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

భద్రాచలం, అక్టోబర్ 1: పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్లో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ హాజరవుతారని, నాయకులు హాజరు కావాలని కోరారు.

అర్చకులకు పునశ్చరణ తరగతులు

భద్రాచలం, అక్టోబర్ 1: పట్టణంలోని అంబాసత్రంలో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ధూప, దీప నివేదన అర్చకులకు వైదిక స్మార్త ఆగమ పునశ్చరణ తరగతులను నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి, సహాయ కమిషనర్ ఏ సులోచన, దేవస్థానం వేద పండితులు హనుమత్ శాస్త్రి, ఎల్ఆర్‌కే ప్రసాద్, ఆగమ నిష్ణాతులు రాధాకృష్ణ శర్మ, ప్రసన్న కుమార్, ఆర్ పద్మనాభ శాస్త్రి, ఖమ్మం జిల్లా అర్చక సంఘం అధ్యక్షుడు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

నవోదయ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన

సారపాక, అక్టోబర్ 1: బ్రిలియంట్ నవోదయ కోచింగ్ ఆధ్వర్యంలో ఆదివారం సారపాక బ్రిలియంట్ స్కూల్, కళాశాలలో నిర్వహించిన నవోదయ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన లభించింది. జిల్లాలో వివిధ పాఠశాలల్లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నవోదయ కోచింగ్ చైర్మన్, బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో చదువుకునే విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించి వారిలో ప్రతిభను ప్రోత్సహించేందుకు నవోదయ మోడల్ పరీక్షను నిర్వహించినట్లు తెలిపారు. పరీక్ష ఫలితాలను 8వ తేదీన ప్రకటిస్తామన్నారు.

మోడల్ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

సీనియర్ సిటిజన్లకు సత్కారం

సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న అధికారులు

భద్రాచలం, అక్టోబర్ 1: ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పట్టణానికి చెందిన పెన్షనర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు వై మంగయ్య, ఎస్ఎల్ తాయారమ్మకు ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో స్త్రీ, శిశు సంక్షేమ జిల్లా అధికారి వేల్పుల విజేత సన్మానించారు.

సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో శ్రమదానం

దుమ్ముగూడెం, అక్టోబర్ 1: స్వచ్ఛత పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని లక్ష్మీనగరంలో 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదానం నిర్వహించారు. రేగుబల్లి ఆశ్రమ పాఠశాల, పోలీస్‌స్టేషన్ ఆవరణ, సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ ఆవరణ, ఎంపీడీవో, ఎంఈవో కార్యాలయం ఆవరణల్లో చెత్తాచెదారం సీఆర్‌పీఎఫ్ జవాన్లు తొలగించారు.

స్వచ్ఛతా హీ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది

దుమ్ముగూడెం, అక్టోబర్ 1: మండల కేంద్రమైన లక్ష్మీనగరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణతో పాటు మండలంలోని అన్ని పంచాయతీల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు.

భద్రాచలం, అక్టోబర్1: కేంద్రం ప్రభుత్వం తలపెట్టిన ఒకటో తారీఖు ఒక గంట కార్యక్రమంలో భాగంగా భద్రాచలం సీఆర్పీఎఫ్ 141బెటాలియన్ సిబ్బంది రామాలయం పరిసర ప్రాంతాలు, సరస్వతి శిశుమందిర్‌లో స్వచ్ఛత హీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.

హెడ్‌కానిస్టేబుల్ మృతికి సంతాపం

మౌనం పాటిస్తున్న సీఐ రమాకాంత్, ఎస్సైలు శ్రీనివాస్, రాజేశ్‌కుమార్, సిబ్బంది

మణుగూరు టౌన్, అక్టోబర్ 1: భద్రాచలంలో విధులకు వచ్చిన హెడ్‌కానిస్టేబుల్ శ్రీదేవి ఆకస్మిక మృతి పట్ల మణుగూరు పోలీసులు ఆదివారం సంతాపం వ్యక్తం చేశారు. సీఐ రమాకాంత్, ఎస్సైలు శ్రీనివాస్, రాజేశ్‌కుమార్, సిబ్బంది పోలీస్‌స్టేషన్‌లో సంతాప సూచికంగా మౌనం పాటించి నివాళి అర్పించారు.

విరాళాల దాతలకు నేడు సత్కారం

భద్రాచలం, అక్టోబర్ 1: భద్రాద్రి రామయ్యకు రూ. లక్షకు పైబడి విరాళాలు అందజేసిన దాతలను సోమవారం సీతారామచంద్రస్వామి దేవస్థానం తరపున సత్కరించనున్నట్లు దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామికి వివిధ సేవలు, అన్నదానం, బంగారం, వెండి వస్తువులు, వసతి గృహాల గదుల నిమిత్తం రూ. లక్షకు పైగా విరాళాలు సమర్పించిన దాతలను సోమవారం గాంధీ జయంతి రోజున తానీషా కల్యాణ మండపం వద్ద నూతనంగా నిర్మించిన టీటీడీ సత్రంలో సత్కరించనున్నట్లు పేర్కొన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే దాతల కోసం వసతి గదులు కేటాయించామని తెలిపారు. దాతలకు పులిహోర, బెల్లం పొంగలి ప్రసాదం, టీ, కాఫీ, భోజన సదుపాయం కల్పించామన్నారు. దాతలను సత్కరించిన తరువాత వారికి కండువా, జాకెట్ ముక్క, రాగిమాడ, తలంబ్రాల ప్యాకెట్, వందగ్రాముల లడ్డూలు రెండు ఇస్తామని ఈవో తెలిపారు.

రామయ్యకు స్వర్ణ పుష్పార్చన

భద్రాచలం, అక్టోబర్ 1: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం అంతరాలయంలోని మూలవరులకు ఉదయం ప్రత్యేక అభిషేకం, ధృవమూర్తులకు స్వర్ణ పుష్పార్చన జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు. వారాంతపు సెలవులు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రామయ్యను దర్శించుకున్నారు.

కాంగ్రెస్, బీఎస్పీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

చర్ల, సెప్టెంబరు 1: మండలంలోని కుదునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్, ఆర్ కొత్తగూడెం నుంచి బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి వెంకట్రావె గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గీదా కోదండరామయ్య, బీఆర్ఎస్ చర్ల మండల ప్రధాన కార్యదర్శి లంక రాజు, ప్రచార కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు ఐనవోలు పవన్, భద్రాచలం మండల ఉపాధ్యక్షుడు ఎండీ నవాబ్, కుదునూరు సర్పంచ్ కుంజా కమల, నాయకులు దొడ్డి తాతారావు, ఎస్‌డీ అజీజ్, గొర్ల రాజబాబు, గూడపాటి సతీశ్, జన్నార్ధన్, తుర్రం రవి, సత్యనారాయణ రాజు, సిద్ధి సంతోశ్, నాగరాజు పాల్గొన్నారు.

కండువా కప్పి ఆహ్వానిస్తున్న తెల్లం వెంకట్రావు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

భద్రాచలం, అక్టోబర్ 1: పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీకి చెందిన అన్నం చక్రధర్‌కు మంజూరైన రూ.31వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు చక్రధర్ ఇంటికెళ్లి అతని భార్యకు అందజేశారు. బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఎండీ నవాబ్, డివిజన్ యువత అధ్యక్షుడు మల్లెల లోకేశ్, నాయకులు పెద్దినేని శ్రీనివాస్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

గణేశ్ మండపంలో అన్నదానం

మణుగూరు టౌన్, అక్టోబర్ 1: పట్టణంలోని బంగారం దుకాణ వ్యాపారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో ఆదివారం అన్నదానం ఏర్పాటు చేశారు. తొలుత భక్తులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యనారాయణ, చంద్రశేఖర్, సుబ్రమణ్యం, నాయుడు, శంకర్, భక్తులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE

★ఖమ్మం, చిల్లకల్లు వంటి పట్టణాలకు చేరువలో వేగంగా అభివృద్ధి చెందుతున్న వత్సవాయి మండల కేంద్రంలో గల మా వెంచర్‌లో 100 గజాల ఇండ్ల స్థలం కేవలం : 4,50,000/- మాత్రమే, సంప్ర : 9030644798
KMM

★Iconic Infra హైదరాబాద్ HMDA & DTCP లే అవుట్‌లో ప్లాట్లు విజయవాడ హైవే చౌటుప్పల్, సాగర్ హైవే యాచారం, శ్రీశైలం హైవేలలో. ఫోన్: 9154102338.
NT-310375

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.